రాగం: అభోగి

తాళం: ఆది

ఇతరము లిన్నియు నేమిటికి
మతిచంచలమే మానుట పరము

1. ఎక్కడిసురపుర మెక్కడివైభవ
మెక్కడి విన్నియు నేమిటికి
ఇక్కడనే పరహితమును బుణ్యము
గక్కున జేయగ గల దిహపరము

2. ఎవ్వరు చుట్టము లెవ్వరు బంధువు
లెవ్వ రిందరును నేమిటికి
రవ్వగులక్ష్మీరమణుని దలపుచు
ఇవ్వల దా సుఖియించుట పరము

౩. ఎందరు దైవము లెందరు వేల్పులు
ఎంద రిందరును నేమిటికి
కందు వెరిగి వేంకటగిరిరమణుని
చిందులేక కొలచిన దిహపరము